## అంగరంగ వైభవంగా ఐలోని మల్లన్న కళ్యాణం



8 లో


# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 8 | ఏప్రిల్ 2024 | పేజీలు : 8






# గెలుపై లక్ష్యంగా గురి

**గెలుపు బాధ్యత ఎమ్మెల్యేలదే**

**అసెంబ్లీ సెగ్మంట్లలో ఓట్లు తగ్గకూడదని సీఎం ఆదేశం**

**వరంగల్, మానుకోట సిట్లు గెలవాలని లక్ష్యం**

**తగ్గితే ఇమేజ్‌పై ఎఫెక్ట్**

**శాసన సభ్యుల్లో మొదలైన టెన్షన్**

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు లోక్ సభ ఎన్నికలు రెఫరెం డంగా మారాయి. తమ నియోజకవర్గాల్లో మెజార్టీ ఓట్లు సాధించేందుకు ఎమ్మెల్యేలకు లోక్ సభ ఎన్నికలు రెఫరెండం గా మారడంతో వారు తర్జన భర్జన పెడుతున్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో పోలైన ఓట్ల శాతం కంటే ఎక్కువ సాధంచాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించడంతో ఎమ్మెల్యేలంతా అలర్ట్ అవుతున్నారు. పవర్ లోకి వచ్చిన ఫస్ట్ ఎన్నికలు కావడంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సిరియస్గా మిగతా 2లో..



సిద్దేశ్వర ఆలయం హనుమకొండ ఆదివారం ఫాల్గుణ మాసం మాస శివరాత్రి సందర్భంగా సిద్దేశ్వరునికి ప్రత్యేక అలంకరణ

## ఈనెల19న లవ్ మౌరీ సినిమా విడుదల



2 లో

మంచి సందేశాత్మక చిత్రం ఆదరించండి హీరో నవదీప్

## హసన్ పర్తిలో ఘోర రోడ్డు ప్రమాదం

లారీని ఓవర్ టేక్ చేయబోయి ద్విచక్ర వాహనానికి ఢీ కొట్టిన కారు ప్రమాదంలో వ్యక్తి మృతి



2 లో

## వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా

# సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం

**పార్లమెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యేలు ముఖ్య నాయకులు**



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్ : రాబోయే వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ముఖ్య నేతలతో సీఎం క్షేత్రస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి లోక్ సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు మిగతా 2లో..

# గెలుపే లక్ష్యంగా గురి

మొదటి పేజీ తరువాయి..

తీసుకుంటుంది. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన వేవ్ లోక్ సభ ఎన్నికల్లో కంటిన్యూ అవుతుందా,ఆ గ్రాఫ్ పెరుగుతుందా అని ఎమ్మెల్యేలు అనాలసిస్ చేసుకుంటున్నారు. అంతేకాకుండా ప్రజల మదిలో ఏమున్నదనేది ఎన్నికల్లో తెలుస్తుందని నేతలు భావిస్తున్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికలకు, లోక్ సభ ఎన్నికలకు చాల తేడా ఉంటుందని నేతలు భావిస్తున్నారు. లోక్ సభ ఎన్నికలలో మోదీ హవా కొనసాగుతుండడంతో లోక్ సభ ఎన్నికలు ఎమ్మెల్యేలకు సవాల్ గా మారాయి. గ్రాఫ్ పెంచుకునేందుకు చేయాల్సిన వ్యూహాలను కాంగ్రెస్ అధిష్టానం వారికి పలు సూచనలు చేస్తుంది. దీనిలో భాగంగానే ప్రస్తుతం పార్టీ కంటిన్యూగా చేరికలపై దృష్టి పెట్టింది. లోక్ సభ ఎన్నికల్లో సెగ్మంట్ల వారీగా ఓటు శాతాన్ని పరిశీలిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడంతో ఎమ్మెల్యే మెజార్టీ పై ముఖ్య నేతలతో సమాలోచనలు చేస్తున్నారు.. మూడు నెలల పాలన పై ప్రజల సంపూర్ణ అభిప్రాయాలను ఇప్పటికి పిసగట్టలేని పరిస్థితి ఉండటంతో నేతలు కాస్త టెన్షన్ పడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఓట్ల శాతం కంటే పార్లమెంట్ ఎన్నికల్లో తక్కవ వస్తే తమ పరిస్థితి ఏమిటో అని టెన్షన్ పడుతున్నారు.

### ఎంపి సీట్లు గెలవాలనే లక్ష్యంగా....

వరంగల్, మహబుబాబాద్ ఎంపి సీట్లు గెలవాలనే కాంగ్రెస్ అదిష్టానం పరిశీలకు లకు, మంత్రులకు, ఎమ్మెల్యే లకు సూచించింది. అదికాకుండా మెజార్టీ లోక్ సభ సీట్లు గెలుస్తామని ఏఐసిసి కి ఇచ్చిన హామి విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఎమ్మెల్యేలందరికి వివరించారు. వంద రోజుల కాంగ్రెస్ పాలనకు ఈ ఎన్నికలు రెఫరెండం అని గుర్తు చేశారు . దీంతో ఇప్పుడు ఎమ్మెల్యేలంతా ఎవరి వాళ్ల సొంత నియోజకవర్గాల్లో కాంగ్రెస్ మెజార్టీ పై దృష్టి సారిస్తున్నారు. ఆర్టీసి ఉచిత జర్నీ, ఆరోగ్య శ్రీ రూ. 10లక్షల కు పెంపు, రూ. 500 లకు గ్యాస్ , 200 యూనిట్లు ఫ్రీ పవర్, ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ లను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యేలకు ఆదేశించింది. పదేళ్ల బీఆర్ఎస్, బిజేపి పాలనను చూశారని ఇప్పుడు కాంగ్రెస్ కు అవకాశం ఇవ్వండి అంటూ ప్రచారం చేయాలని సూచించింది. ముఖ్యమంత్రి ఇప్పటికే ప్రతి పక్షాలకు సవాల్ విసిరారు. తమ వంద రోజు ల పరిపాలన కు ఇది రెఫరెండం అని నొక్కి చెప్పారు. కాంగ్రెస్ పరిపాలన పై ప్రజలకు పూర్తి విశ్వాసం ఏర్పడిందని , మూడు నెలల్లో ప్రజలకు స్వచ్ఛ లభించేలా నిర్ణయాలు తీసుకున్నామని ఎమ్మె ల్యేలు ప్రజలకు వివరించాలని పేర్కొంటున్నారు. అయితే ఆరు గ్యారెం టీల అమలు ఎమ్మెల్యేల పని తీరు ఏ విధంగా ఉన్నదనే అంశాల ప్రభావం లోక్ సభ ఎన్నికల్లో తప్పని సరిగా ఉంటుంది. ప్రజల మదిలో ఏమున్నదనేది లోక్ సభ ఎన్నికల్లో తెలియడం ఖాయం. వరంగల్, మహబుబబాద్ ఎంపి స్థానాలను గెలువక పోతే ప్రతి పక్షాల నుండి ఎలాంటి విమర్శలు వస్తాయనే దానిపై కూడా అధికార పార్టీలో చర్చ మొదలైంది. పైగా హై కమాండ్ ఎలా రియాక్ట్ అవుతుందోనని పార్టీ టాస్క్ గా తీసుకుందని ఎమ్మెల్యేలు భావిస్తున్నారు. లోక్ సభ ఎన్నికలు ఎమ్మెల్యేల కు సవాల్ గా మారాయి.



## వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా
## సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం

మొదటి పేజీ తరువాయి..

కార్యాచరణ క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు నాయకులకు బాధ్యతల కేటాయింపు తదితర అంశాలపై సుదీర్ఘంగా ముఖ్య నేతలతో చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య నేతలతో కొనసాగిన సుదీర్ఘ చర్చలలో అటవి పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, కాంగ్రెస్ మహిళా నాయకురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య తదితరులు ఉన్నారు.

## హసన్ పర్తిలో ఘోర రోడ్డు ప్రమాదం



హసన్ పర్తి, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూల మలుపు వద్ద ఆదివారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హన్మకొండ నుండి కరీంనగర్ వైపుగా వెళుతున్న కారు లారీని ఓవర్ టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని వేగంగా ఢీ కొట్టిన ఘటనలో ద్విచక్రవాహనం నడుపుతున్న వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే... మృతుని బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన గిన్నారపు రాజు (34) కూలీ చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం కూలీ పనుల నిమిత్తం అనంతసాగర్ నుండి తన ద్విచక్రవాహనం పై హన్మకొండకు వెళ్తున్నాడు. మార్గ మధ్యలో హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూల మలుపు వద్ద ఎదురుగా వస్తున్న కారు లారీని ఓవర్ టేక్ చేస్తూ రాజు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని వేగంగా ఢీ కోట్టింది. దీంతో రాజు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం సహా కారు రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని తాకడంతో విద్యుత్ స్తంభం విరిగి రాజుకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడ్డ రాజును స్థానికులు 108 అంబులెన్స్ వాహనంలో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఎంజిఎంకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు అంబులెన్స్ మెడికల్ సేవకుడు ప్రకాష్ తెలిపారు. మృతుని బార్య రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్ స్పెక్టర్ సురేష్ తెలిపారు.




### సుర్రు మంటున్న సూర్యుడు..
## విద్యార్థులు బేజారు



వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ఒంటిపూట బడులకు వెళ్తున్న విద్యార్థులు రోజురోజుకూ పెరుగుతున్న ఎండవేడికి ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలకు వెళ్తున్నప్పుడు ప్రారంభమవుతున్న ఎండ.. ఇళ్లకు వచ్చేప్పుడు ప్రచండంగా మారుతోంది. సరిగ్గా 12.30గంటలకు బడులు వదులుతుండడం, ఎండ తీవ్రత గరిష్ఠానికి చేరుకోవడంతో తరగతి గదుల్లోంచి బయటకు వచ్చిన వెంటనే ఒక్కసారిగా వడలిపోతున్నారు. కేజీ నుంచి ఐదో తరగతి విద్యార్థులు బడి నుంచి బయటకు వచ్చిన మరుక్షణం వేడిని తట్టుకోలేక స్కూల్ వ్యాన్లు, ఆటోల్లోకి వెళ్లి కూర్చుకుంటున్నారు. తల్లిదండ్రుల వాహనాల్లో వెళ్లేవారు ఎండకు అలాగే నిల్చుంటున్నారు. విద్యాసంస్థలు ఎక్కువగా ఈ పరిస్థితులున్నాయి. చిన్నారుల ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం సెలవులు ప్రకటించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు పాఠశాలలు పదుల సంఖ్యలో ఉన్నాయి. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేప్పుడు ట్రాఫిక్ అంతగా లేకపోయినా.మధ్యాహ్నం 12.30కు ఇంటికి వచ్చేప్పుడు ఆయా ప్రాంతాలో విపరీతంగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతోంది. ఎండవేడికి తోడు కాలుష్యం జతవ్వడంతో చిన్నారులు ఉడికిపోతున్నారు. పదినిమిషాలు స్కూలు బయట ఉంటేచాలు.. చెమటతో వారి దుస్తులు తడిసిపోతున్నాయి. వీరిలో కొందరు సొమ్మసిల్లి పడిపోతున్నారు. విద్యార్థులు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ ఇంట్లోనే ఉండాలంటూ వాతావరణశాఖ, వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇందుకు విరుద్ధంగా పాఠశాలల విద్యార్థులు మ. 12.30 నుంచి గంటపాటు రహదారులపై ఉంటున్నారని కొందరు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఈనెల19న లవ్ మౌరీ సినిమా విడుదల

### మంచి సందేశాత్మక చిత్రం ఆదరించండి: హీరో నవదీప్




హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్: మంచి సందేశాత్మక కథతో తెరకెక్కిన లవ్ మౌరి సినిమాను ఈ నెల 19న విడుదల చేసేందుకు సన్నాహకాలు చేస్తున్నట్లు ఆ సినిమా హీరో నవదీప్ తెలిపారు. ఆదివారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నవదీప్ మాట్లాడుతూ తను కొంత విరామం తరువాత హీరోగా సరికొత్తగా కనిపించబోతున్న చిత్రం లవ్,మౌళి అన్నారు. విభిన్నమైన, వైవిధ్యమైన ఈ చిత్రానికి అవనీంద్ర దర్శకత్వం వహించగా ఈ చిత్రాన్ని నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్ తో కలిసి నిర్మాణ పనులు టాలీవుడ్ టాలెంటెడ్ టెక్నిషియన్స్ కి అడ్డాగా మారిన సి స్పేస్ భాధ్యతలు తీసుకుంది అని తెలిపారు. ఇప్పటికే విడుదలైన పాటలను చూస్తుంటే సినిమా అంచనాలను మరింత పెంచే విధంగా ఉందని తెలిపారు.

## లారీ ఢీకొని జీపీ కార్మికుడి మృతి



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 07,మేజర్ న్యూస్(సూర్య): లారీ ఢీకొని గ్రామ పంచాయతీ కార్మికుడు మృతి చెందిన సంఘటన జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో జరిగింది.సీఐ ముస్కరాజు తెలిపిన విరాలు ఇలా ఉన్నాయి.స్టేషన్ ఘనపూర్ గ్రామపంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్న మైలా పరుశురాములు (60) ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు స్టేషన్ ఘనపూర్ గ్రామ శివారున గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు ఎదురుగా డివైడర్ మీద ఉన్న మొక్కలకు నీళ్ల పడుతున్నాడు.ఈ క్రమంలో టీ.ఎస్-07-యుకె 5349 నెంబర్ గల లారీని నడుపుతున్న రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలానికి చెందిన డ్రైవర్ కొప్పుల మహేష్ హన్మకొండ వైపు వెళ్తూ లారీని అజాగ్రత్తగా నడిపి మొక్కలకు నీళ్ల పోస్తున్న ట్రాక్టర్ ను వెనుకనుంచి ఢీకొట్టగా పరుశురాములు తీవ్ర గాయలపాలయ్యాడు.బాధితునికి మెరుగైన చికిత్స నిమిత్తం ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# కష్టజీవుల హక్కుల కోసం పోరాడాలి...!

### దోపిడీ లేని సమాజం రావాలి: సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య



మరిపెడ,ఏప్రిల్ 07,మేజర్ న్యూస్(సూర్య):ఎర్రజెండా ఆధ్వర్యంలో కష్టజీవుల హక్కుల కోసం కడవరకు పోరాడిన వ్యక్తి తూము మల్లయ్యఅని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్యఅన్నారు. మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామంలో తూము మల్లయ్య సంస్మరణ సభ ఆదివారం జరిగింది.ఈ సభకు మండల కార్యదర్శి దుండి వీరన్న అధ్యక్షత వహించాగా అలవాల వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూము మల్లయ్య కార్మికుల హక్కుల సాధనకు పోరాడారని పేర్కొన్నారు.అంగన్వాడి, ఆశ, కార్మిక, కర్షక, ఉద్యోగ ,ఉపాధి కూలీల హక్కుల కోసం ఎర్రజెండా ఆధ్వర్యంలో జరిగే పోరాటంలో ముందుగా నడిచారన్నారు.తన ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోయినా హాస్పిటల్లో ఉండి కూడా ఎర్రజెండా పోరాటాలు నిర్వహణ పై ఆరా తీసే వారని తెలిపారు.దోపిడీ లేని సమాజం రావాలని నిరంతరం కోరుకునే వారిని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిపీ (ఎం) జిల్లా నాయకుడు గునిగంటి మోహన్, బోల్లం అశోక్, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షుడు అవుల మల్లయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య,సిపిఎం మరిపెడ మండల కమిటీ సభ్యులు బాణాల రాజన్న, నందిపాటి వెంకన్న, కందాల రమేష్, నాయకులు కొయ్యడ రామయ్య, అల్లి శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, షరీఫ్, నందిపాటి స్టాలిన్, చిన్ననాటి స్నేహితులు మేకల కృష్ణయ్య, చెన్నబోయిన వెంకన్న, షరీఫ్, మల్లన్న భార్య తూము మీనమ్మ, కుమారులు విజయ్, ప్రుత్వీరజ్, బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో బిజెపికి డబల్ డిజిట్ ఖాయం

### మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న



మరిపెడ,ఏప్రిల్ 07,మేజర్ న్యూస్(సూర్య):డోర్నకల్ అసెంబ్లీ కన్వీనర్ బలుగురి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మరిపెడ కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల డోర్నకల్ నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించినటువంటి మండల అధ్యక్షులు,ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బూత్ కమిటీలు పటిష్టత ,లాభార్థి సంపర్క్ అభియాన్ కార్యక్రమం గురించి వివరించి,భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్ భారీ మెజార్టీతో గెలిపించడం కోసం బూత్ స్థాయిలో పటిష్టంగా కమిటీలు ఏర్పరచి, ఇంటి ఇంటికి వెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి దేశంలో 400 సీట్లను సాధించి, కొత్త చరిత్రను సృష్టిస్తుంది.బిజెపి గెలుపు.. బూత్ స్థాయి కార్యకర్తల బలంతోనే సాధ్యం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ కృష్ణ,సీనియర్ నాయకులు కాంతమ్మ, జనార్ధన్,మండల అధ్యక్షులు లింగం నాయక్, జోగి దిలీప్, గుండాగాని భరత్ గౌడ్,గంగాధర్ మండల ప్రధాన కార్యదర్శులు కొమ్ము శోభన్, వీరన్న, హుస్సేన్ నాయక్, ఆఫీస్ ఇంచార్జ్ జగన్,రూరల్ మండల గిరిజన మోర్చా అధ్యక్షులు సుధాకర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి జాటోత్ శ్రీను మృతి



నర్సింహుల పేట ఏప్రిల్ 7 సూర్య మేజర్ న్యూస్. పురుగుల మందు తాగి జాటోత్ శ్రీను మృతి. ఎస్ ఐ సతీష్. గురువారం మండలంలోని ఎర్రచక్ర తండా గ్రామపంచాయతీ పరిధిలోని రూపులతండకు చెందిన జాటోతు శ్రీను సన్నాఫ్ దేవోజీ(43 )సంవత్సరాలు, లంబాడా( వ్యవసాయం) తనకున్న మూడు ఎకరాల వ్యవసాయ భూమిలో సగం మిర్చి పంట మరియు సగభాగం వరి పంట వేసినాడు మిర్చి పంట సరిగా దిగుబడిరాక , వేసిన వరిపంట ఎండిపోవడంతో మరియు పంట పెట్టుబడి ఎక్కువ కావడంతో కొంత మేర అప్పులై ఆర్థిక నష్టం జరగగా ఇదే విషయంపై భార్యాభర్తల మధ్య చిన్నపాటి తగాద జరగగా క్షణికావేశంలో తీవ్ర మనస్థాపానికి గురై వ్యవసాయ పనుల నిమిత్తం తెచ్చుకున్న పురుగుల మందు తాగి అపస్మారస్థితిలోకి వెళ్ళగా వెంటనే మహబూబాబాద్ జనరల్ హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి అందాద10:30 గంటల ప్రాంతంలో మరణించినాడు మృతుడికి భార్య మరియు ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్య జాటోత్ మాలి ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ పి. వెంకన్న కేసు నమోదు చేయగా స్థానిక ఎస్సు గంద్రాతి సతీష్ దర్యాప్తు చేస్తున్నారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయంగా బియ్యాన్ని పంపిణీ చేశారు. మండలంలోని ధర్మ తండా గ్రామ పంచాయతీ పరిది లో అంగోతు రమణమ్మ అనే శతాధిక వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందింది. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ధర్మ తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా శంకర్ ఆధ్వర్యంలో 50కిలోల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా ఆదివారం మృతుడి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భాస్కర్, మైనారిటీ అధ్యక్షులు అమీరొద్దీన్, ప్రచార కమిటీ అధ్యక్షులు రాజు, ఎస్టి సెల్ అధ్యక్షులు బోడ రవి, మంగ్య, బిక్షపతి, జాని, రెడ్డి, శ్రీను, భికనా, భద్రు, సాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# దొంగే...దొంగ..దొంగ...అని అరిచినట్లు ఉంది పెద్ది సుదర్శన్ రెడ్డి వైఖరి...!

### నీతులు మాట్లాడితే ప్రజలు, రైతులు నమ్మే పరిస్థితిలో లేరు

### రానున్న ఎంపీ ఎన్నికల్లో మళ్లీ తగిన బుద్ధి చెప్పడం ఖాయం

### చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వైఖరి దొంగే...దొంగ..దొంగ...అని అరిచినట్లు ఉందని చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి అన్నారు. ఆదివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజల విశ్వాసాన్ని గెలిచి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం సాధించి ప్రజల నమ్మకాన్ని గెలుస్తూ గత వందరోజుల పై పాలనలో చెప్పినట్టుగా హామీలు నెరవేర్చే పనిలో ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ఉంటే మరోవైపు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి దృఢ సంకల్పంతో ఉన్నారన్నారు. అందులో భాగంగానే ఈరోజు మహిళలకు ఆర్టీసీలో ఉచిత రవాణా వ్యవస్థ, గృహాలకు ఉచిత కరెంటు హామీ, రూ. 500 కే గ్యాస్ బండ, ప్రజలకు రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం ఆరోగ్యశ్రీ ద్వారా అమలు పరుస్తూ మిగతా హామీలైన రుణమాఫీ, గృహలక్ష్మి, డబల్ బెడ్ రూమ్ ఇల్లు తదితర హామీల అమలుకై పూర్తిస్థాయి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ తరుణంలో అధికారాన్ని కోల్పోయి కమిషన్లు దక్కక కోడిగుడ్డు పై ఈకలు పీకుతున్నట్లు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తన స్థాయిని మించి అవాకులు, చివాకులు మాట్లాడుతున్నాడన్నారు. పెద్దగా మాట్లాడితే పెద్దవారవుతారని తన అభిప్రాయం కావచ్చని తన వైఖరి చూస్తుంటే దొంగే.. దొంగ దొంగ అని అరిచినట్టు ఉందన్నారు. గత ప్రభుత్వంలో అధికారంలో ఉండి ఎమ్మెల్యేగా తనకు అవకాశం వచ్చినప్పుడు నర్సంపేట ప్రాంతవాసులకు మంచి చేయవలసిన సమయంలో అది మరిచి ధనార్జననే ధ్యేయంగా నయీం ముఠా సభ్యులతో భూకబ్జాలు చేసి, అధికార దుర్వినియోగం చేసి ప్రతి పనిలో కమిషన్లు పొంది వేల కోట్లు సంపాదించి, హత్య రాజకీయాలకు ఆజ్యం పోసి, ఆర్థిక దందాలకు పాల్పడ్డాడన్నారు. ఈరోజు నీతి వాక్యాలు వల్లబోస్తూ మాట్లాడుతూ ఉంటే ఇక్కడి ప్రజలు, రైతులు గాని నమ్మే పరిస్థితిలో లేకుండా నవ్వుతున్నారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నీ అహంకారానికి విసిగిపోయి ఓట్ల ద్వారా గుడ్డలో చెప్పు పెట్టి చెంపపై కొట్టిన జనానికి ఈసారి ఆ గుడ్డ అవసరం లేకుండా పోతుందన్నారు.కోటి ఎకరాల మాగాని కొరకు కాళేశ్వరం నిర్మాణం అని చెబుతూ కెసిఆర్ మరియు ముఠా సభ్యులు వేలకోట్ల



రూపాయల అవినీతికి పాల్పడి వారి కడుపులు నిండినాక వరివేస్తే ఉరి వేసుకున్నట్లే యాసంగిలో వరి పంట వేయొద్దు వేస్తే ప్రభుత్వం కొనుగోలు చేయదని రైతులను బెదిరించిన కేసీఆర్ మాటలను తెలంగాణ ప్రజలు ఎప్పటికి మరిచిపోరన్నారు. కర్రు కాల్చి ప్రజలు వాత పెట్టినాక ఈరోజు ఫామ్ హౌస్ వదిలి కేసీఆర్ మళ్లీ ప్రజల వద్దకు వచ్చి కల్లెబొల్లి నాటకాలు ఆడుతూ నీలాంటి వారితో ఆ మాటలకు అనుగుణంగా డాన్సులు వేయిస్తున్నాడన్నారు. దీనిని తెలంగాణ యావత్తు ప్రజానీకం గమనిస్తున్నారన్నారు. నాణ్యత లేకుండా బ్యారేజీలు నిర్మించి రైతులకు అవసరమయ్యే నీరు దుర్వినియోగం అవ్వడానికి కారకుడైనటువంటి కేసీఆర్ ని అడుగు కాలువలపంటి రైతులకు సరిపడా నీరు ఎందుకు రావడం లేదని అంతేకాని నోటికి వచ్చినట్టు నీతులు వల్లిస్తే రానున్న ఎంపీ ఎన్నికల్లో కూడా తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

పంటలకు మద్దతు ధర, బోనస్ అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అంతేకాక నర్సంపేట శాసనసభ్యులు మాధవరెడ్డి పై ఇక్కడి నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు పూర్తిస్థాయి నమ్మకం ఉందన్నారు. రైతుల కొరకు ప్రభుత్వం ద్వారా డిబిఎం కాలువలు తవ్విన చరిత్ర దొంతి మాధవ రెడ్డిదని అయితే ఆ కాలువల పక్కకు ఉన్న మొరం అమ్ముకున్న చరిత్ర నీదన్నారు.ఏకకాలంలో రుణమాఫీ అని ప్రజలను మోసం చేసి ఐదేళ్ల ప్రభుత్వం గడిచాక కూడా కొందరికి మాత్రమే రుణమాఫీ అమలు చేసి 80 శాతం మంది రైతులను మోసం చేసిన చరిత్ర నీ ప్రభుత్వానిదని గుర్తుంచుకోవాలన్నారు. కనీసం కౌలు రైతులను గుర్తించని మీరు ఈరోజు వారి పై కపట ప్రేమ ప్రదర్శించినంత మాత్రాన ఇక్కడి రైతులు అమాయకులు కాదని వారికి నూటికి నూరు శాతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎమ్మెల్యే దొంతి మాధవి రెడ్డి ఎల్లవేళలా అండగా ఉంటారన్నారు.ఎన్నికలలో లబ్ధి పొందాలి అనే ఆలోచనతో అధికార దుర్వినియోగం ద్వారా లేని వ్యవసాయ యాంత్రీకరణ పథకం పేరు మీద రైతులను మోసం చేసి వందల కోట్ల రూపాయలు సంపాదించిన నీ చరిత్ర నిజం కాకపోతే నీ పై విచారణకి సిద్ధపడి నీ నీతి నిజాయితీని నిరూపించుకోవాలని ఆయన సవాల్ విసిరారు.

# బాధిత కుటుంబాన్నీ పరామర్శించిన పోగుల



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 07,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లు గ్రామంలో 105 సంవత్సరాల వయో వృద్ధుడు మారోజు సత్యనారాయణ అనారోగ్య కారణాలతో శనివారం రాత్రి మృతి చెందారు.ఈ మేరకు ఆదివారం కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు పోగుల సారంగపాణి సత్యనారాయణ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చేపూరి కుమార్, నాయకులు చేపూరి ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్, మండల నాయకులు చేపూరి రాజశేఖర్, చేపూరి రాజు, పొన్న రాజేష్,బిఆర్ఎస్ నాయకులు భాస్కుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



## ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ రామక శ్రీనివాస్

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్: అకస్మాత్తుగా వచ్చే గుండె పోటు ప్రమాదాల నుంచి మనిషి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సీపీఆర్ పై సరైన అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ రామక శ్రీనివాస్ అన్నారు. ఆదివారం హనుమకొండ రాంనగర్ లోని శ్రీనివాస హర్ట్ సెంటర్ లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సీపీఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డాక్టర్ రామక శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం వయస్సుతో నిమిత్తం లేకుండానే ఎంతో మంది అకస్మాత్తుగా గుండె పోటుకు గురై సకాలంలో వైద్య సేవలు అందక మరణించడం జరుగుతున్నదని, ఈ క్రమంలో ఆసుపత్రికి దూరంగా ఉన్న సమయంలో గుండె పోటుకు గురైన వ్యక్తిని సీపీఆర్ చేసి ప్రాణాపాయం నుండి కాపాడ వచ్చునని తెలిపారు. సడెన్ కార్డియాక్ అరెస్టు కు గురైన వ్యక్తిని ప్రత్యక్షంగా చూస్తున్న వారు తమ చేతులతో సమర్థవంతమైన చాతి మర్దన చేయడం ద్వారా అతనిని బతికించే అవకాశాలు మెరుగుపడవచ్చునని చెప్పారు. సీపీఆర్ చేయడంతో పాటు వెంటనే అత్యవసర వైద్య వ్యవస్థ అయిన 108 కు సమాచారం ఇచ్చి సకాలంలో వైద్యం అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. సడెన్ కార్డియాక్ అరెస్టు కు అనేక కారణాలు ఉన్నాయని, ప్రస్తుతం సురక్షితమైన ఆహారం, నీరు అందకపోవడంతో పాటు మద్యం, పొగాకు ఉత్పత్తులు, డ్రగ్స్ , సరైన వ్యాయామం లేక పోవడం లాంటి వాటి కారణంగా గుండె పోటుకు గురవతుంటారని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆరోగ్యం – మన హక్కు అన్న నినాదం ఇచ్చిందని, దీని ద్వారా ప్రతి ఒక్కరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరైన వైద్య సదుపాయాలు, సౌకర్యాలు అందుబాటులో ఉంచాల్సిన భాధ్యత ఉందని అన్నారు. ఇతర హక్కుల



మాదిరిగానే ప్రతి ఒక్కరి జీవించే హక్కును కూడా ప్రభుత్వాలు కాపాడాల్సి ఉందన్నారు. ముఖ్యంగా ఆదివాసీ, గిరిజన ప్రాంతాల్లో కూడా నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయా లేదా అన్నది ప్రభుత్వాలు చూడాలని సూచించారు. గుండె పోటుకు గురై వ్యక్తులు మరణిస్తే అది వారి కుటుంబానికే కాక సమాజానికి కూడా నష్టమని చెప్పారు. ఈ క్రమంలో తమ శ్రీనివాస హర్ట్ సెంటర్ ఆద్వర్యంలో 2009 నుండి ఆకస్మికముగా గుండె పోటు వచ్చినప్పుడు చేయాల్సిన సీపీఆర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులకు సీపీఆర్ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ డీఎంహెచ్ఓ డాక్టర్ పి. సాంబశివరావు, టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్ పాల్గొన్నారు.

# కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం

## వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 07,మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజారిటీతో గెలిపిస్తామని జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్ అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో వసంత్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేసీఆర్ కుటుంబ పాలనతో విసిగిపోయిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టడం జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రేవంత్ రెడ్డి సీఎం అయిన వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,500 లకే గ్యాస్ వంటి పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు.ఆయన ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులైన ఎంతో మంది ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు.అందులో భాగంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి,కడియం కావ్య కాంగ్రెస్ లో చేరడం శుభసూచకమని వారి చేరికనుమనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి నాయకత్వంలో అందరం కలిసివరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజారిటీతో గెలిపించుకుని రాహుల్ గాంధీని ప్రధాని కావడానికి కృషి చేస్తామన్నారు.అలాగే నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరకు సముచిత స్థానం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.మొదటి నుంచికాంగ్రెస్ పార్టీ జెండాను తమ భుజాలపై మోస్తున్న కార్యకర్తలకు రానున్న స్థానిక ఎన్నికల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని ఎమ్మెల్యే కడియంను వసంత్ కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ వేములపెల్లి ప్రకాష్ రావు



ఖానాపూర్ ఏప్రిల్ 07, సూర్య న్యూస్ : ఖానాపురం మండలం ఖానాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బోడ మంగ్యానాయక్ భద్రమ్మ దంపతుల కుమారుడు శ్రీకాంత్ – మానసల రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మౌలానా, గంగాపురం అనిల్,రాజు,మర్రి రామస్వామి, బోడ దేవ,ఎంపీటీసీ పూలు, బోడ పున్నం, పాలకొండ ఐలయ్య, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): అమీనాబాద్ గ్రామంలోని మోడల్ స్కూల్ ప్రవేశాల కోసం జరిగిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు సిఎస్ ప్రసన్నలక్ష్మి, డివో ప్రభాకర్ రావులు ఆదివారం తెలిపారు.6వ తరగతి ప్రవేశాల కోసం 51 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 35 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. 7, 8, 9 తరగతులలో ప్రవేశాల కోసం 28 మంది దరఖాస్తు చేసుకోగా 17 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు.



## విద్యార్థులు ఉన్నతంగా ఎదగడం గర్వకారణం

### పూర్వ ఉపాధ్యాయుడు కేదాసి వెంకటేశ్వర్లు

హసన్ పర్తి, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్: పూర్వ విద్యార్థులు జీవితంలో ఉన్నతంగా ఎదగడం గర్వకారణమని పూర్వ ఉపాధ్యాయుడు కేదాసి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం హసన్ పర్తి మండల కేంద్రంలో ఆదివారం మహాత్మా గాంధీ విద్యాలయం 2001–2002 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలలో వివిధ హోదాలలో ఉన్న పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులంతా కలుసుకున్నారు. వారు చదువుకున్న పాఠశాల పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆనాటి గురువులు వెంకటేశ్వర్లు, నరేందర్, విజేందర్ రెడ్డి, సుధాకర్, కిరణ్, అంజద్ గురువులను విద్యార్థులు శాలువాతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు రషీద్ ఖాన్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



తొర్రూర్ ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ జెడ్పిటిసి మహబూబాబాద్ జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ సహధర్మచారిని, ఉపాధ్యాయురాలు సబిహా భాను తండ్రి రషీద్ ఖాన్ (96) శనివారం సాయంత్రం అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదివారం మృతుడి స్వగ్రామమైన మంచిర్యాల జిల్లా లక్షెట్టి పేట్ మున్సిపాలిటీ కేంద్రంలో గల వారి నివాసానికి వెళ్లి రషీద్ ఖాన్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారితో మృతుని పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేసిన వారిలో రాయిశెట్టి చంద్రయ్య, బి ఆర్ఎస్ పార్టీ ఆరవ డివిజన్ అధ్యక్షులు రాయిశెట్టి వెంకన్న, పట్టణ ఉపాధ్యక్షులు రాయిశెట్టి ఉపేందర్, బొలాగని వెంకన్న, రాయిశెట్టి యాకేందర్, రాయిశెట్టి రాజశేఖర్, మంగళ పెల్లి మురళి, గార అనిల్ తదితరులు ఉన్నారు.

# సీఐ క్రాంతి కుమార్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు




ఆత్మకూరు ఏప్రిల్ 07,( సూర్య న్యూస్): ఆత్మకూరు పోలీస్ స్టేషన్ సిఐగా పదవి బాధ్యతలు చేపట్టిన సిఐ క్రాంతికుమార్ ను ఆదివారం ఆత్మకూరు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. సిఐ కలిసిన వారిలో మాజీ ఎంఆర్పిఎస్ నాయకులు నాగేల్లి రాజు, మండల ఇన్చార్జి గోవింద రవికుమార్, సీనియర్ నాయకులు సంగె మహేందర్, మండల అధ్యక్షులు కోగిల లక్ష్మణ్, పరికి నవీన్, నత్తి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# రంగనాయకమ్మ సాహిత్య పురస్కారం అవార్డుల ప్రకటన

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్: చెన్నమనేని రంగనాయకమ్మ స్మారక సాహిత్య పురస్కారం అవార్డులను ఏప్రిల్ నెలాఖరులో హైదరాబాద్ లో అందించనున్నట్లు శ్రీలేఖ సాహితీ సంస్థ అధ్యక్షులు డాక్టర్ టి. శ్రీరంగ స్వామి, ఉపాధ్యక్షు లు పల్లె శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు. తమ ప్రకటనకు స్పందించి విశిష్టాద్వైత సాహిత్య అవార్డు నిమిత్తం తమ పుస్తకాలను పంపించిన రచయితలకు, కవులకు అభినందనలు తెలిపారు. ఈ అవార్డులకు న్యాయనిర్ణేతలుగా డాక్టర్ శ్రీరంగా చార్య, ఆచార్య యస్.వి.రామారావు, శ్రీమాన్ ముడుంబై వరదాచార్య వ్యవహరించారగా వేదాంత దేశికులు శ్రీదేవి మురళీధర్ ను ఈ అవార్డు కు ఎంపిక చేసినట్లు, ఆళ్వారుల చరిత్ర పద్యకావ్యము - వేంకట రమణ మూర్తి , రాయరత్న మంజూష - గార రంగనాధం లకు ప్రత్యేక పురస్కారాలు అందించనున్నట్లు వారు తెలిపారు.

## ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులుగా బొచ్చు నాగరాజు



పరకాల ఏప్రిల్ 07, సూర్య న్యూస్: ధర్మ సమాజ్ పార్టీ పరకాల మండల అధ్యక్షులుగా బొచ్చు నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు. ఆదివారం పరకాలలో జిల్లా అధ్యక్షులు రమేష్ మహారాజ్ ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఎన్నికైన నాగరాజు మా ట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి ప్రజలే కాకుండా అగ్రకులలో ఉన్న పేదలకు సైతం అందుబాటులోఉంటానని తెలి పారు. ఇంత పెద్ద బాధ్యతను నా పై పెట్టిన రాష్ట్ర అది నాయ కులు విశారదన్ మహారాజ్, జిల్లా అధ్యక్షులు రమేష్ మహారాజ్ లకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులుగా బొచ్చుహరీష్, ప్రధాన కార్యదర్శిగా మంద శ్రీకాంత్, కోశాధికారిగా కృష్ణ , కార్యదర్శిగా ప్రశాంత్, శ్రీకాంత్, బాలు, అజయ్ , నిశాంత్ , కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**1998-99 పదవ తరగతి బ్యాచ్**

**పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్న పూర్వ విద్యార్థులు**

ఆత్మకూర్ ఏప్రిల్ 07, (సూర్య న్యూస్): నేడు ఉన్నతమైన రంగాల్లో రాణిస్తున్న ప్రతి వ్యక్తి ఒకనాటి విద్యార్థియేనని అలనాటి ప్రధానోపాధ్యాయులు ఆనంద కుమార్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో 1998- 99 ,పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు 25వ సంవత్సరముల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆనంద కుమార్ మాట్లాడుతూ ప్రఖ్యాత శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఒకనాటి విద్యార్థి దశ నుండి వచ్చిన వారేనని ఆ విధంగా చెప్పుకుంటూ పోతే ఎంతోమంది మేధావులు విద్య ద్వారానే ఉన్నతమైన స్థితికి ఎదిగారని పేర్కొన్నారు. అదేవిధంగా నేడు చదువుతున్న ప్రతి విద్యార్థి చదువు పట్ల మక్కువ చూపిస్తూ ఉన్నతమైన స్థితికి ఎదిగే విధంగా ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. నేడు అన్ని రంగాల్లో ఉన్నతమైన పదవుల్లో ఉన్న ప్రతి వ్యక్తి ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాల లోనే చదివిన వ్యక్తులని, కానీ నేడా పరిస్థితి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ భూతం మింగేసిందని ఒకింత ఆవేదన వ్యక్తం చేశారు. అది పేద విద్యార్థులకు శాపంగా మారిందని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థను రూపు మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు తూముల రామస్వామి మాట్లాడుతూ నాటి విద్యార్థి దశ నుండి నేటి వరకు అంచెలంచెలుగా ఎదిగిన మీరు తమ కుటుంబంతో పాటు సామాజిక సేవలో భాగం పంచుకోవాలని సూచించారు. కొన్ని వ్యవస్థలు నిర్వీరియామౌతున్నాయని వాటిని యువత పునరుద్ధరించడానికి నడుము బిగించాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఒక్కొక్కరుగా మాట్లాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందభాష్పాలను వదిలారు. నాటి గురువులైన ఉపాధ్యాయులను పూలతో పాదాభిషేకాలు చేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి గురువుల ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రవీందర్ , విశ్రాంత ఉపాధ్యాయులు తూముల రామస్వామి, జునూతల జనార్దన్ రెడ్డి, నిర్మలాదేవి, సాంబయ్య, రమణాచారి వేణుగోపాల్ ,గోపాల్ రెడ్డి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో
# గ్రామ దేవతలకు పూజలు



గణపురం ఏప్రిల్ 07 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పాల్గున మాసం బహుళ త్రయోదశి ఆదివారం పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు ప్రతినెల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.

## ఘనంగా అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు



వరంగల్ టౌన్, ఏప్రిల్ 07, సూర్య న్యూస్: వరంగల్ అల్లు అర్జున్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు వేల్పుకొండ రవి, నగర అధ్యక్షులు ఎండి గౌస్ ఆధ్వర్యంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కరాటే ప్రభాకర్, చిరంజీవి జిల్లా అధ్యక్షుడు బేడేదే వీరన్న, సాయిధరమ్ తేజ్ జిల్లా అధ్యక్షుడు ఆడుప మహేష్ పాల్గొని సుమారు 400 మందికి అన్నదానం చేశారు. రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ సమీపంలో దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేసినప్పుడు పేర్కొన్నారు. అన్ని రంగాల్లో యువత చెడు మార్గంలో వెళ్లకుండా ప్రజలకు సేవ కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఎండి హుస్సేన్. నాగరాజు. వంశీ తో పాటు అభిమానులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పిఏ గంగాధర్
# తండ్రి అనారోగ్యంతో మృతి

**అంతిమ యాత్రలో పాల్గొని పాడే మోసిన మాజీ ఎమ్మెల్యే**



ఇనుగుర్తి ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ ( సూర్య): ఇనుగుర్తి మండలం లోని చిన్నముప్పారం గ్రామానికి చెందిన భారాస నాయకులు రాయిలి గంగాధర్ తండ్రి రాయిలి వెంకన్న అనారోగ్యంతో మృతి చెందగా పార్థివదేహానికి పూలుమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని పాడే మోసిన మహబూబాబాద్ మాజీ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ నీలం దుర్గేష్, గుండా వెంకన్న, మండల గ్రామ భారాస నాయకులు మరియు తదితరులు ఉన్నారు.

# వాలీబాల్ కోచ్ క్రీడాకారులగా తీర్చిదిద్దిన బిక్షపతికి ఆర్థిక సహాయం

**అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు**

**ప్రభుత్వ ప్రోత్సాహం కోసం ఎదురు చూస్తున్నాడు**

ఇనుగుర్తి ఏప్రిల్ 07 మేజర్ న్యూస్( సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని బిక్షపతి ఎంతోమందికి వాలీబాల్ క్రీడలో నైపుణ్యాన్ని స్పందించి క్రీడాకారులుగా తీర్చిదిద్దిన ఇనుగుర్తి గ్రామానికి చెందిన సట్ల బిక్షపతికి క్రీడాకారులు 5,116 రూపాయలను ఆర్థికసాయంగా అందజేశారు. ఆయన వద్ద శిష్యరికం పొంది క్రీడాకారులుగా ఎదిగిన రమేష్, సంతు, ప్రవీణ్, శ్రీనివాస్ బిక్షపతి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని, సమకూర్చిన డబ్బులు రమేష్ అందజేశారు. త్వరలో మరింత మంది తో కలిసి పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం అందించనున్నట్లు రమేష్ తెలిపారు. ఎంతోమందిని క్రీడాకారులుగా తీర్చిదిద్దిన బిక్షపతి ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా దాతల సహాయం కోసం ప్రభుత్వ ప్రోత్సాహం కోసం నిరీక్షిస్తున్నారు.



# ముగిసిన అన్నె సంతోష్ ఉద్యమ ప్రస్థానం

### రెండు దశాబ్దాలకు పైగా ఉద్యమ బాటలోనే

### మిలిటెంట్ నుంచి అంచలంచలుగా అగ్రనేతగా

### 23 ఏళ్లు ఇంటి ముఖమే చూడని వైనం

### అంతిమయాత్రలో పాల్గొన్న ప్రజాసంఘాల నేతలు

కాటారం, ఏప్రిల్ 7, మేజర్ సూర్య న్యూస్ : తెలంగాణ - ఛత్తీస్గఢ్ రాష్ట్రం సరిహద్దులోని బీజాపూర్ జిల్లా ఉసుర్ బ్లాక్ పూజారి కాంకేర్ సమీపంలోని కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో శనివారం జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందడంతో మావోయిస్టు అగ్రనేత అన్నె సంతోష్ (సాగర్) ఉద్యమ ప్రస్థానం ముగిసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం అంకుషాపూర్ గ్రామపంచాయితీ పరిధిలోని దస్తగిరి పల్లె గ్రామంలో ఆదివారం అంత్యక్రియలు పోలీసుల కను సంఘంలో జరిగాయి. దహన సంస్కారాల్లో వివిధ ప్రాంతాల నుండి ప్రజా సంఘాల నాయకులు, బంధువులు, గ్రామ ప్రజలు హాజరయ్యారు. సంతోష్ మృతదేహం ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు గ్రామానికి చేరుకోగా 23 ఏళ్ల క్రితం వెళ్లి విగత జీవిగా ఇంటికి రావడంతో తట్టుకోలేకపోయిన తల్లిదండ్రులు కన్నీరు నీరుగా విలపించారు. అంకుషాపూర్, దస్తగిరి పల్లె గ్రామస్తులు కూడా సంతోష్ మృతదేహానికి నివాళులర్పించి విలపించారు. ప్రజా సంఘాల నాయకులు సంతోష్ అమరహే అంటూ నినాదాలు చేశారు. సంతోష్ ఎదురు కాల్పుల్లో హతం కాలేదని బూటకపు ఎన్ కౌంటర్ అంటూ ప్రజాసంఘాల నేతలు, బంధుమిత్రులు ఆరోపించారు. దస్తగిరి పల్లె గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.కాటార మండలం అంకుషాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని దస్తగిరి పల్లె గ్రామానికి చెందిన అన్నే ఐలయ్య, సమ్మక్క దంపతులకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె, వారిలో మొదటి కుమారుడు సంతోష్ ఆయన బాల్యం తన అమ్మమ్మ ఇంటి వద్ద కొనసాగించాడు. పదవ తరగతి పూర్తవ్వగానే సంతోష్ కు దుంపిల్లపల్లికి చెందిన యువతితో వివాహం చేశారు.





పెళ్లయిన ఏడాది తర్వాత భార్యతో వివాదాలు అదే సమయంలో పీపుల్స్ వార్ విప్లవ గీతాలను ఆలపించడం పట్ల ఆకర్షితుడయ్యారు 2001 సంవత్సరంలో అటవీ బాట పట్టారు.

### మిలిటెంట్ నుంచి మావోయిస్టు అగ్ర నేతగా పలు బాధ్యతలు

2001 సంవత్సరంలో మావోయిస్టులో చేరిన అన్నే సంతోష్ (సాగర్) 23 ఏళ్ల పాటు మావోయిస్టు పార్టీ ఛత్తీస్గఢ్ ప్రాంతాలలో పలు హోదాలలో బాధ్యతలు నిర్వర్తించారు. మొదట మిలిటెంట్ నుండే కొన్ని ఏళ్ల తర్వాత అసిస్టెంట్



దలకమాండర్ గా, డివిజనల్ కమిటీ మెంబర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. ఇటీవల దండకారణ్య తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్ తోపాటు స్పెషల్ సెకండ్ సీఆర్సి కమాండర్ గా బాధ్యతలు నిర్వర్తించారు.

### 23 ఏళ్లుగా ఇంటి ముఖం చూడకుండా

పీపుల్స్ వార్ లోకి వెళ్లి నా సంతోష్ తన 23 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో ఒక్కరోజు కూడా ఇంటి ముఖం చూడలేదు. నిరుపేదలైన తల్లిదండ్రుల అవస్థలు పడుతున్న పట్టించుకోలేదు. కనీసం ఫోన్ కూడా చేయలేదు. ఇప్పుడు తన కొడుకు ఎలా ఉంటాడోనని తల్లిదండ్రులు అన్నె ఐలయ్య, సమ్మక్క దంపతులు అప్పుడప్పుడు ఆవేదన చెందుతుండేవారు. గ్రామస్తులకు కూడా ఆయన పేరు తప్ప అయిన ఉనికి తెలియదు. తెలంగాణ చత్తీస్గడ్ సరిహద్దుల్లో జరిగిన ఎన్కౌంటర్లో అన్నె సంతోష చనిపోయిన విషయం శనివారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులు తెలిసినప్పటికీ తమ కొడుకు కాదని తల్లిదండ్రులు తెలిపారు. అర్ధరాత్రి పోలీసులను పిలుపు రావడంతో బంధువులు తల్లిదండ్రులు ఛత్తీస్గఢ్ కు బయలుదేరారు. ఏది ఏమైనాప్పటికీ పీడిత తాడిత ప్రజల కోసం ఉద్యమ బాట పట్టిన మావోయిస్టు అగ్ర నేత ఎన్ కౌంటర్ నేల రాలడంతో అంకుసాపూర్ గ్రామం ఉద్యమ బిడ్డను కోల్పోయింది. ఆదివారం జరిగిన శవ యాత్రలో విప్లవ పాటలు మారుమోగాయి

## కౌన్సిలర్ ఆధ్వర్యంలో
## విద్యుత్ స్థంబాల ఏర్పాటు



భూపాలపల్లి టౌన్ ఏప్రిల్ 07 మేజర్ న్యూస్ సూర్య:భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు క్రిష్ణకాలనీలోని పోచమ్మగుడి లైన్లో గత 20 సంవత్సరాలుగా విద్యుత్ సౌకర్యం లేదు. విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఇటీవల వార్డు కౌన్సిలర్ ఎడ్ల మౌనిక కరాటే శ్రీనివాస్ కు తెలిపారు. స్పందించిన కౌన్సిలర్ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆదివారం 4 విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయించారు. సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్ కు ఈ సందర్భంగా కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.



## రెండు లక్షల విలువ చేసే దుక్కిడేట్లే మృతి

### ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

### రైతుకు దుక్కిడేట్లే ఆధారం... ఆర్థిక సహాయం అందించండి

ఖానాపూర్ ఏప్రిల్ 07, సూర్య న్యూస్ : ఖానాపూర్ మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో ఒక వ్యక్తి ఇంటి నిర్మాణానికి పిల్లర్ పొక్కలు తీసి కొన్ని అనివార్యకారణాల వలన అలాగే ఉంచడం తో రెండు రోజుల క్రితం రాత్రి వేళలో అటువైపు వచ్చిన మూగా జీవాలు రెండు లక్షల విలువచే ఎడ్లు అ పిల్లరు గుంతలో పడి మృతి చెందాయి. అ పక్కన ఉన్న గ్రామస్తులు వాసన వస్తుంది అని చూడగా అ గుంతలో పడి మృతి చెందినట్లు గుర్తించారు. అప్పటికి అ రైతు గ్రామంలో ఎడ్ల కొరకు వెతుకుతూ ఉన్న క్రమంలో ఈవిషయం తెలవడంతో అ రైతు కన్నీరు మున్నిరై పోయారు రైతుకు రెక్కాడితే గాని కడుపులోకి ముద్ద లేని పేదరికం, కాయకష్టం చేసుకుని దుక్కిటెద్దులు కొనుక్కుని పొలం గొర్రు, నాగలి, పొయ్యిల కట్టెల, గుంటుక పనులు చేస్తేనే చేతికి ఉన్న 5 వేళ్ళు కడుపులోకి పోయేది. అలాంటి సాధారణ రైతుకు గోతిలో పడి మృతి చెందిన 2 దుక్కిటెద్దులు చూసి గుండెలు పగిలేలా ఏడ్చిన రైతును చూసి కన్నీళ్ళు పర్యంతం అయిన గ్రామస్థులు. అలాంటి జీవనాధారం లేని వ్యక్తికి మానవతా దృక్పథం తో ఎవరికి తోచిన విధంగా వారు ఆర్థిక సహాయం చేయగలరని ప్రార్థన. బసబోయిన కుమారస్వామి అశోక్ నగర్ కు





చెందిన 2 ఎద్దులు గోతిలో పడి 06.04 2024 రోజున మృతి చెందడం జరిగింది. అ రైతుకు ఆర్థిక సహాయంంగా అందిచ్చేవారు. ఫోన్ పే లేదా గూగుల్ పే పంపవలసిన నంబర్: 9704750927 బసనబోయిన యకయ్య, అని గ్రామస్తులు ప్రకటన ద్వారా తెలియజేశారు.

# నాగుర్ల పై సోమనాథ్ చిట్ ఫండ్ ఎండి బాబురావు ఆరోపణలు నిరాధారం



### నాగుర్ల వెంకటేశ్వర్లు మీద అబండాలు వేయడం సమంజసం కాదు

### సోమనాథ్ చిట్ ఫండ్ ఆర్బిట్ ఫార్మా కంపెనీతో నాగుర్లకు ఎటువంటి సంబంధం లేదు

### బాపురావును పరామర్శించిన ఆరే సంక్షేమ సంఘ నాయకులు

పరకాల ,ఏప్రిల్ 07: సమాజంలో మంచి పేరున్న వ్యక్తి నాగుర్ల వెంకటేశ్వర్లు పై సోమనాథ్ చిట్ ఫండ్ ఎం డి బాపూరావు ఆరోపణలు చేస్తూ అబాండాలు వేయడం సమంజసం కాదని ఆరే సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీ అన్నారు.ఆదివారం ఆరే సంక్షేమ సంఘం,ఉద్యమకారుల ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని స్వర్ణ గార్డెన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆరే సంక్షేమ సంఘం నాయకులు, ఉద్యమకారులు పాల్గొని మాట్లాడారు.ఈ సమావేశంలో ఆరె సంక్షేమ సంఘం రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మోర్తాల చందర్ రావు మాట్లాడుతూ సోమనాథ్ చిట్ ఫండ్ ఎం డి బాపూరావు ఆత్మహత్య ప్రయత్నం చేయడం బాధాకరమని, ఆయనను మా ఆరే సంక్షేమ సంఘం తరపున పరామర్శించడం జరిగినదని బాబురావు కుటుంబ సభ్యుల ద్వారా నిజా నిజాలు తెలుసుకొని విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమస్యలు ఏమైనా ఉంటే పెద్ద మనుషుల ద్వారా పరిష్కరించుకోవాలి కానీ ఆత్మహత్య ప్రయత్నం చేయడం సరికాదని అన్నారు. కుటుంబ సభ్యుల ద్వారా తెలిపిన సమాచారం ఏమంటే సోషల్ మీడియాలో బాపూరావు పెట్టిన ఫోటోలన్నీ పాతవే అని,వాటిని ఇప్పుడు సందర్భానుసారం వాడుకొని సానుభూతి పొందేందుకు ప్రయత్నించారని అన్నారు. చిట్ ఫండ్ నుండి నాగుర్ల వెంకటేశ్వర్లు 2021 ఏప్రిల్ 6 వ తేదీననే తన వాటాను బాబురావుకు విక్రయించి, రూ.50 లక్షల విక్రయ దనము పొంది, బయటకు వచ్చినట్లు అన్ని ఆధారాలు ఉన్నాయని గుర్తు చేశారు. చిట్ ఫండ్ , ఫార్మా కంపెనీలను బాబురావు సొంతం చేసుకుని నిర్వహిస్తుండగా కొంత కాలానికి లావాదేవీలు జరగక చిట్ ఫండ్ సంస్థ స్తంభించడంతో, చిట్టి సభ్యులకు చెల్లించాల్సిన చెల్లింపులు నిలిచిపోయినవని , దానితో చిట్టి సభ్యులు బాబురావు పై ఒత్తిడి చేశారని తెలిపా. ఆర్థిక సమస్యలతో కోట్టు మిట్టాడుతున్న బాపురావు తన భార్యతో కలిసి నాగుర్ల వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి ఎలాగైనా మా కుటుంబాన్ని సమస్యల నుండి గట్టెక్కించాలని బ్రతిమాలిడితే వారికీ సహాయం చేసేందుకు నాగుర్ల ముందుకు వచ్చాడు తప్ప, వీరిద్దరి మధ్య ఎటువంటి లావాదేవీలు ఏమి లేవని అన్నారు. బాపురావు ఆరోపించినట్లు వెంకటేశ్వర్లు వద్ద నుండి కోటి 93 లక్షలు రావాల్సి ఉన్నదని బాబురావు చెప్పింది అబద్ధమని ,అట్టి కోటి 93 లక్షల రూపాయలు నాగుర్ల ద్వారా చిట్టీలు వేసిన 46 మంది సభ్యులకు మాత్రమే చెల్లింపు చేయడం కోసం నాగుర్ల వద్ద భూమి రూపంలో ఉంచగా,44 మందికి ఇప్పటికే సెటిల్ చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఇద్దరు మాత్రమే మిగిలి ఉన్నారు. ఎల్ఐసి ఆఫీసు ముందు ప్లాటు ఇచ్చినానని బాబురావు చెబుతున్నది అబద్దమే. ఇట్టి ప్లాటు బాబురావుకు 10 సంవత్సరాల క్రితం నుంచి డబ్బు ఇవ్వాల్సి ఉన్న గోవర్ధన్ రెడ్డి అనే వ్యక్తి పద్దును బండి సారంగపాణి, జెండా రాజేష్ ల ద్వారా రెండున్నర కోట్ల వరకు సెటిల్ చేసిన నాగుర్ల, అది నగదు రూపంలో రాకపోయేసరికి గోవర్ధన్ రెడ్డి తో పార్ట్నర్ గా ఉండి సదరు డబ్బు ద్వారానే పైన తెలిపిన 46 మంది సభ్యులకు డబ్బు చెల్లింపులు చేసినారు. బాబురావు చెప్పిన విషయము జీరో పెట్టుబడితో చిట్ ఫండ్ చేరినాడు అని చెప్పిన మాట అబద్ధమని తన వాటా ప్రకారం డబ్బు చెల్లించినట్టు చట్టపరమైె నటువంటి ఆధారాలు అన్నీ ఉన్నాయని పేర్కొన్నారు. నాగుర్ల అడిగినది బాబురావు చిట్టి సభ్యులకు చెల్లింపుల చేయవలసిన దానికోసమే కానీ,నాగుర్ల సొంతం కోసం కాదని తెలిపారు.

# మా ఓటు మా ఆదివాసీలకే

### మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ఆదివాసీ అభ్యర్థిని గెలిపిస్తాం

### జి ఎస్ పి ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసెంట్ పూనెం ప్రతాప్

వాజేడు ఏప్రిల్ 7 మేజర్ న్యూ సూర్య : ఆదివారం మండలం కేంద్రంలో ఆదివాసీ నాయకులు బొదెబోయిన సురేష్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో జిఎస్పి ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసెంట్ పూనెం ప్రతాప్ పాల్గొని మాట్లాడుతూ.బుర్జువ రాజకీయ పార్టీలు మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ నీ బంజరులకే ప్రాధాన్యత ఇస్తున్నారని పూర్తిగా ఆదివాసులతో నిండిన మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ ను ఏ రాజకీయ పార్టీ కూడా ఆదివాసులకు కేటాయించలేదని ఆయన అన్నారు,1976 లో కాంగ్రెస్ పార్టీ తమ ఓటు బ్యాంకు కోసం పక్క రాష్ట్రాల్లో ఓసి, బీసీలుగా చలామణి అవుతున్న బంజరులని ఎస్టీ జాబితాలో కలిపింది కాంగ్రెస్ పార్టీ కాద అని ఆయన ప్రశ్నించారు ? ఎవరి స్వార్థం కోసం ఆదివాసీల్ని ఉపయోగించుకుంటున్నారని భూమిని నీటిని అడవిని నమ్ముకుని ఆదివాసీలు బ్రతుకుతుంటే బంజారాలను ఎస్టి జాబితాలో చేర్చారని తమ ఓటు బ్యాంకు కోసం ఏ కులాలైనా ఎస్టీ జాబితాలో కలుపుతారా అని ఆయన వ్యాఖ్యానించారు.భద్రాచలం పార్లమెంటు మహబూబాబాద్ కు తరలిస్తుంటే ఏ రాజకీయ పార్టీ నాయకులు ఎందుకు?నోరు తెరచి మాట్లాడం లేదని,ప్రజల శ్రేయస్సు కొరకు పోరాటాలు ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు. మన గెలుపు కోసం ఆదివాసీ ఉద్యోగసంఘాలు ప్రజా సంఘాలు, ఆదివాసీ సమాజం, నడుం బిగించి ముందుకు వెళ్లాల్సిన సమయం ఆసన్నమైందని తెలియజేశారు, మహబూబాబాద్ పార్లమెంట్ లో అత్యధిక ఓటు బ్యాంక్ కలిగి ఉన్న ఆదివాసీలకు టిక్కెట్ కేటాయించక పోవడాన్ని 47000 అత్యధిక ఓటు బ్యాంక్ ఉన్న ఆదివాసీలను విస్మరించి లంబాడాలకు టికెట్ కేటాయించడాన్ని ఆదివాసీ సంఘాలన్నీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని.బూర్జువ రాజకీయ పార్టీలు ఆదివాసీలను అణిచి వేసే అతి పెద్ద కుట్రగా ఆదివాసీ ప్రజాసంఘాలు అభివర్ణిస్తూ మన జాతిని చైతన్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిజేశారు.ఇన్ని రోజులు ఒక ఎత్తు ఇప్పుడు ఒక ఎత్తు... ఆదివాసీలం అందరం ఏకమై మన ఓటు మనకే వేసుకుందామనే నినాదం తో గూడాలన్ని కదలాలని.

లంబాడాలకు మన గుడాల నుండి ఒక్క ఓటు కూడా పడకుండా సరైన గుణపాఠం చెప్పాలని అన్నారు, ఏ రాజకీయ పార్టీ కూడా ఆదివాసీలను అభ్యర్థులుగా ప్రకటించకపోవడం ఆదివాసీలు అందరూ ఏకమై ఒకటే తాటిపైకీ వచ్చి దీనిలో భాగంగా అందరూ కూడా ముక్తకంఠంతో ఏకమై ఆదివాసి పార్లమెంట్ ఆదివాసీ అభ్యర్థిని గెలిపించుకునే దిశ ముందుకు పోదామని అన్నారు,మన అస్తిత్వాన్ని కాపాడుకుందాం అని ఆదివాసి సమాజానికి తెలిపారు.ఈ సమావేశంలో మండల నాయకుడు కారం రాజబాబు ,రాంకుమార్,చంటి, తదితరులు పాల్గొన్నారు.





# డీజెల ఏర్పాటుకు అనుమతులు లేవు

### హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 07 ,మేజర్ న్యూస్: డి.జె వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, డి.జె లకు ఎలాంటి అనుమతులు లేవని హనుమకొండ ఏసీపీ ఒక ప్రకటనలో తెలిపారు. అర్ధరాత్రి సమయాల్లో పెళ్లి ఊరేగింపు వేళ డిజెలు ఏర్పాటకు అనుమతులు లేవని ఏసీపీ దేవేందర్ రెడ్డి తెలిపారు. డి.జె వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, డి.జె లకు ఎలాంటి అనుమతులు లేవని పేర్కొన్నారు. అర్ధరాత్రి సమయాల్లో పెళ్లి ఊరేగింపు వేళ డిజెలు వినియోగిస్తుండడంతో వీటి ద్వారా అధిక శబ్దాలు వస్తుండడంతో హృద్రోగులు,వృద్ధులకు ఆరోగ్య సమస్య ఉత్పన్నం కావడంతో పాటు పరీక్షల వేళ విద్యార్థులకు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజల నుండి ఫిర్యాదులు వస్తుండటంతో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ సూచనల మేరకు డిజే ల వినియోగంపై పోలీసులు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఇందులో భాగంగా ఇకపై నగరంలో డి.జె ల ఏర్పాటుకు అనుమతి లేదని ఏర్పాటు చేస్తే డి.జె ను సీజ్ చేయడంతో పాటు నిర్వాహకులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే వివాహ ఊరేగింపులు కూడా రాత్రి 10.30 లోపు పూర్తి చేసుకోవాల్సి ఉంటుందని, ఎవరైనా పోలీసుల ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఏసిపి దేవేందర్ రెడ్డి తెలిపారు.



## ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ఎం(ట్రన్స్ పరీక్షలు పరిశీలించిన డీఈవో రామారావు

నెల్లూరు ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు మహబూబాద్ డీఈఓ రామారావు తెలిపారు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఎంట్రెన్స్ టెస్ట్ రాస్తున్న విద్యార్థులను పరిశీలించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యార్థులు చిన్నతనంలోనే పోటీ పరీక్షలలో పాల్గొని వారి టాలెంటును చాటుకోవడం సంతోషంగా ఉందని అన్నారు దీంతో రానున్న రోజుల్లో వారు పోటీ పరీక్షలో పాల్గొనేందుకు ఆసక్తి కనపరిచి కాంపిటేషన్ పరీక్షల్లో ఈజీగా పాల్గొని ప్రతి టాలెంట్ టెస్ట్ లో విజేతలుగా ముందుకు సాగేందుకు ఇలాంటి పరీక్షలు అవసర పడతాయని అన్నారు విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి కాంపిటీషన్ పరీక్షల్లో పాల్గొని ప్రతిభ ఘనపరిచి ఉన్నంత స్థాయికి ఎదగడంతో పాఠాలు బోధించిన గురువులు కన్న తల్లిదండ్రులకు ఎంతో సంతోషంగా ఉంటుందని అన్నారు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 116 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాసేది ఉండగా 91 మంది ప్రజెంట్ అయ్యారని 25 మంది ఆబ్సెంట్ అయ్యారని అన్నారు విద్యార్థుల పరీక్ష రాసే విధానాన్ని పరిశీలించారు

# అంగరంగ వైభవంగా ఐలోని మల్లన్న కళ్యాణం

అయినవోలు మేజర్ న్యూస్ సూర్య ఏప్రిల్ (7) హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని అతి పురాతనమైన కాకతీయ శైవ క్షేత్రం కాలంనాటి కొలువై ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం భక్తులకు ఐలోని మల్లన్న గా దర్శనమిస్తున్న మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలలో చివరి ఆదివారం కావడం వల్ల మొదట మల్లికార్జున స్వామికి మండపం దగ్గర 50 ఫీట్లు అడ్డం, 50 ఫీట్ల నిలువు తో మహా పెద్దపట్నం వేయడం జరిగింది, మల్లికార్జున స్వామి దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు పసుపు బండారి బొట్టుతో రావడం ఇక్కడి ఆనవాయతి అనంతరం ఐలోని మల్లన్న గా భక్తులకు కోరిన కోరికలను తీరుస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ఇరువురి అమ్మవార్లు గొల్ల కేతమ్మ బలిజ మేడలా దేవి అమ్మవార్ల కళ్యాణం చూడడానికి కన్నులు సరిపోవు అన్నట్టు కళ్యాణం జరిపించారు, దేవాలయ మూడ వీధుల్లో మల్లికార్జున గొల్ల కేతమ్మ మెడల దేవిని కళ్యాణ మహోత్సవం అనంతరం ఊరేగించడం జరిగింది, ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద మొత్తంలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని పెద్దపట్నాన్ని చూసి మొక్కులు అప్ప చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాణాధికారి అద్దంకి నాగేశ్వరరావు ,దేవాలయ ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు మధుకర్ శర్మ, వేద పండితులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక జోషి, ఒగ్గు పూజారులు మజ్జిగ



మహేందర్ ,మజ్జిగ మల్లయ్య, మజ్జిగ వెంకట్, మండల మల్లయ్య ,తదితర ఒగ్గు పూజారులతోపాటు ఆలయ సిబ్బంది తో పాటు భక్తులు వేలాదిగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది,





# సమస్త మానవాళి సుఖ సంతోషాలతో జీవించాలి

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్: సమస్త మానవాళి సుఖ సంతోషాలతో జీవించాలి అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆకాంక్షించారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఖుద్దూస్ అధ్యక్షతన సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ పండగ సారాంశం గొప్పది ప్రజలందరూ సోదర భావంతో మెలగాలి అన్నారు.మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే శక్తులతో జాగ్రత్తగా ఉందాం అని సూచించారు.ప్రతి ఏడాది రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ ఏర్పాటు చేస్తున్నాను ఈ పవిత్ర మాసంలో ప్రజలందరికీ మంచి జరగాలి అని భక్తిశ్రద్ధలతో కొలిచే అల్లా దీవెనలు అందరిపై ఉండాలని అన్నారు. పండుగలు ఏవైనా ప్రజల మధ్య ప్రేమ ఆప్యాయతలు పెంచేలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమానికి సైలాని బాబా, మహమ్మద్ అఫ్జల్, అబ్దుల్ మజీద్, మహమ్మద్ నిసార్, మగ్దుమ్, మాజీ డిప్యూటీ మేయర్ సిరాజుద్దీన్, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు నాయిముద్దీన్,ఖలీల్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.






